

నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

www.suryaa.com

గురువారం 16-5-2024 పేజీలు 4

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


### ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్స్ చుట్టుపక్కల

## కిలోమీటర్ వరకు సెక్షన్ 144 అమలు

**కౌంటింగ్ పూర్తయ్యేవరకు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి**

**- జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ**



అనకాపల్లి, మే 15, మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన ఈవీఎం బాక్స్ లను శంకరం గ్రామం కలెక్టరేట్ దగ్గరనున్న ఫ్యూచర్ వరల్డ్ పాఠశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లలో భద్రపరిచామని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తెలిపారు. స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన మూడంచెల కేంద్ర పోలీస్ బలగాల గార్డును, జిల్లా ఆర్మ్డ్ పోలీస్ గార్డును, సివిల్ పోలీస్ బందోబస్తును బుధవారం పరిశీలించి పలు సూచనలు, ఆదేశాలను జారీ చేసారు. స్ట్రాంగ్ రూమ్ కి నలువైపులా పోలీస్ పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని, నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని, స్ట్రాంగ్ రూముల చుట్టుపక్కల ఒక కిలో మీటర్ పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అన్నారు. కావున ప్రజలు ఈ ప్రదేశంలో నలుగురు లేక అంతకన్నా తిరగడం, గుంపులు గుంపులుగా ఉండడం మానుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా సమర్ధవంతముగా విధులు నిర్వర్తించాలని, జిల్లాలోని పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలనీ అధికారులకు ఆదేశించారు.

## అనధికార గ్రావెల్ తరలింపు పై మైన్స్ సీరియస్

**అందుబాటులో లేని రెవెన్యూ అధికారులు, సిబ్బంది.**

సూర్య కథనానికి స్పందన


సూర్య

మునగపాకలో రెవెన్యూ లీలలు

భారీగా గ్రావెల్ తరలింపు
మామూళ్ల మత్తులో మైన్స్ అధికారులు
పంట కాలువలు పూడ్చేసి...
బాహాటంగా బరితెగింపు

అనుమతులు లేకుండానే పంట భూములలో లేఅవుట్ నిర్మాణం

అధికారులు బుధవారం నేటి దినపత్రిక సూర్య లో వచ్చిన 'మునగపాకలో రెవెన్యూ లీలలు ' కథనానికి స్పందించారు. లేఅవుట్ ఫిల్లింగ్ కోసం అనదికారికంగా గ్రావెల్ తరలింపు జరిగినట్లు కథనం రావడంతో ఆవిషయం పై అనకాపల్లి మైన్స్ ఏడీ సుబ్బారాయుడు సీరియస్ అయ్యి సంభందిత అర్ఐ, సర్వేయర్లను పిలిచి వెంటనే నివేదిక సమర్పించాలని ఆదేశించారు. దీంతో బుధవారం మధ్యాహ్నం ఆర్ఐ సిహెచ్ స్వాతి తన సిబ్బందితో లేఅవుట్ ప్రాంతాన్ని సందర్శించి గ్రావెల్ పూడ్చిన ప్రాంతాన్ని పరిశీలించి ఎంతమేర గ్రావెల్ పూడ్చింది అంచనా వేశారు. సంభందిత రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో సదరు భూమి వివరాలు కూడా సేకరించి తుది నివేదిక గురువారం మైన్స్ ఏడి సుబ్బారాయుడుకు సమర్పించనున్నామని తెలియజేసారు.

**మెజారిటీ తగ్గిందని ఆందోళన..!**

**ఓట్లు శాతం తగ్గడంతో అధిష్టానం సీరియస్.?**

**దారులు వెదుకుతున్న ఆ నలుగురు సీనియర్లు..!**

## అంతర్మధనంలో ఆ నలుగురు..!



మెరకముడిదాం మేజర్ న్యూస్ మే 15. అసెంబ్లీ ఎన్నికల పుణ్యమా అని అధికార పార్టీ లో ఆ నలుగురు ప్రముఖ నాయుకులకు కొత్త తలనొప్పి పట్టుకుందని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగు తోంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తెలియక ముందే ట్రైలర్ చూసి ఆ నలుగురు ఆందోళన చెందుతున్నట్లు సమాచారం. దీంతో అదిష్టానం దగ్గర ఏమి సమాధానం చెప్పాలో తెలియక దారులు వెతుకు తున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. ఆ నాలుగు పంచాయితీల లో 2019 ఎన్నికలు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి భారీ మెజార్టీ తెచ్చిపెట్టాయి. అయితే ఇప్పుడు వర్గ రాజకీయాలతో ఒక వర్గం టీడీపి లో చేరిపోవడంతో ఆ నాలుగు పంచాయితీ లలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓట్లుకు గండి పడింది.2019 ఓట్లు తో పోల్చితే భారీగా తగ్గే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అవే ఇప్పుడు తెలుగు దేశం అభ్యర్థి గెలుపుకు ఉపయోగ పడతాయని టిడిపి వారు మంచి జోష్ లో ఉన్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో తొమ్మిది వేలు ఓట్లు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి మెజారిటీ వచ్చాయి.ఆ పార్టీ లో వర్గ విభేదాలతో, ప్రధమ శ్రేణి నాయకులు పార్టీని వీడడంతో ఆ పార్టీ బలం ప్రస్తుతం రెండు నుండి మూడు వేలుకు పడి పోయిందని వైయస్ఆర్ వారే అత్యధికులు చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల లో ఎమ్మల్యే అభ్యర్థి ని డిసైడ్ చేసే మండలం లో ఇలా జరగడం తో కేడరు ఆందోళనలో ఉన్నదని బోగట్టా! ఈ ఫలితాలు కనుక నిజమైతే అధిస్టాన మునకు ఏమి సమాధానం చెప్పాలో తెలియక తలలు పట్టుకుంటూ ఉన్నారని ఆ పార్టీ ఆంతరం గీకుల ద్వారా తెలుస్తోంది. ఇతంతా ఆ నలుగురు స్వయంకృపరాధం గా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇక్కడ మిగతా 2లో

## కాయ్ రాజా కాయ్



**అభ్యర్థుల గెలుపు పై ' కోటి ' ఆశలు.**

**ఫలితాల పై జోరుగా పందాలు...**

**గెలుపెవరిది... కూటమిదా... అధికార పార్టీదా...**

అనకాపల్లి, మే 15, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు సంభందించి హోమ్ ఓటింగ్, పోస్టల్ ఓటింగ్, చివరగా ఈ వీ ఎమ్ ఓటింగ్ వెరసి పోలింగ్ పూర్తయిపోయింది. ప్రజలు వారికి మంచి చేస్తారు అని నమ్మిన పార్టీలకి ఓట్లు వేసేశారు. గెలుపెవరిది అనేది తెలియాలంటే జూన్ 4 వా తేది వరకు వేచియుండక తప్పదు. అయినప్పటికీ గెలుపు మాదే నంటూ అధికార, ప్రతిపక్ష పార్టీ నేతలు పోటా పోటీగా విలేకరుల సమావేశాలు నిర్వహించిమరీ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదీలా ఉండగా సెకండ్ గ్రేడ్ నాయకులు కాస్త అడుగు ముందుకు వేసి గెలుపు మాధేనంటూ పందాలు కూడా పోటాపోటీగానే వేసుకుంటున్నారని బోగట్టా. అనకాపల్లి జిల్లా పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు అండగా ఒక పార్లమెంట్ స్థానం ఉంది. వీటిలో కూటమి నుంచి పోటీ చేసిన అభ్యర్థులతో పాటు బీజేపీ ఎంపి అభ్యర్థి సిఎం రమేష్ కూడా గెలుపు మాదే నంటూ రెండు లక్షల ఓట్లు మెజారిటీ వస్తుంది అని విలేకరుల సమావేశం పెట్టీ మరీ ప్రకటించేశారు. అంతేనా అనకాపల్లి కూటమి అభ్యర్థిగా జనసేన పార్టీ నుంచి బరిలో నిల్చున్న కొణతాల రామకృష్ణ కూడా విలేకరుల సమావేశం నిర్వహించి గెలుపు కూటమిదే అని ప్రకటించారు. దీంతో కూటమిలోని సెకండ్ గ్రేడ్ నాయకుల్లో ఊపు వచ్చి లక్షల్లో పందాలు కాసేస్తున్నారు. అధికార వైఎస్ఆర్సీపీ ఎంఎల్ఏ అభ్యర్థి మలసాల భరత్ కుమార్ కూడా ఎన్నికల్లో తమకు సహకరించిన క్యాడర్ కి కృతజ్ఞతలు తెలుపుతూ ఎన్నికల్లో గెలుపు అధికార వైఎస్ఆర్సీపీదేనని, రాష్ట్రంలో మరోసారి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఇంకేముంది ఇక్కడ కూడా పందెం రాయుళ్ల తక్కువేమీకాదంటూ ఎదురు పందాలతో రెచ్చిపోతున్నారు. వాస్తవానికి ఎన్నికలకు సంభందించి పోలింగ్ పూర్తయిపోయింది. ఇక్కడ పందెం కాసినప్పటికి జూన్ 4 వా తేది ప్రకటించిన ఫలితాలే ఫైనల్ కానీ ఎన్నికల ఫలితాల పై అధికార, ప్రతిపక్ష కూటమి పార్టీలు పలు సర్వేలు ఎవరికి వారు చేయించుకోవడం గెలుపు వారిదేనంటూ సోషల్ మీడియా వేదికగా వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొట్టడంతో పందెం రాయుళ్లు ౼ ంచ్చిపోతున్నట్లు తెలుస్తుంది. అధికార పార్టీ గడచిన ఐదేళ్లలో చేసిన దోపిడీ, అవినీతి పరిపాలన చేసిందంటూ కూటమి పార్టీలు ఉవ్వెత్తున ప్రచారాలు చేసి ఓటు బ్యాంక్ ను తమకు అనుకూలంగా మార్చుకున్నాయని కూటమి పార్టీ నేతలు చెబుతున్నారు. కాగా అధికార పార్టీ ఎన్నడూ లేని విధంగా సంక్షేమం అమలు చేసిందని, కరోనా వంటి కష్ట కాలంలో కూడా ప్రజలకు అందుబాటులోకి వాలంటీర్ వ్యవస్థను పెట్టీ సేవందించిందని అధికార పార్టీ నాయకులు చెప్పుకుంటూ ఓటర్లకు తెలియజేసి అధిక శాతం ఓట్లను సాధించిందని అధికార పార్టీ నేతలు అంటున్నారు. అయితే తమకు వచ్చిన ఓటు అనే ఆయుధాన్ని ప్రజలు ఎప్పుడు సరియైన ఆలోచనతోనే ఉపయోగించి సమర్థులైన నాయకులను ఎన్నుకుంటారనేది జగమెరిగిన సత్యం. మరి విచ్చలవిడిగా అడ్డదారిలో సంపాధించేద్దాం అనుకుంటున్న పందాలు కాస్తున్న పందెం రాయుళ్ళు మరొక్కసారి ఆలోచన చేసుకోండి. ఓటర్ నాడి పట్టడం అంత ఈజీ కాదు సుమా!

**ప్రజల సుభిక్షం కోసం**

## రాజశ్యామల యాగం

**రాష్ట్రం అన్ని రంగాలలో వర్ధిల్లాలి.**

**పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి అభ్యర్థి బోనెల.**

**ఆశీర్వచనం పలికిన పీఠాధిపతి మురపాక కాళిదాసు శర్మ యాజి.**



పార్వతీపురం, మే 15, మేజర్ న్యూస్.. రాష్ట్ర ప్రజల సుఖ సంతోషాలతో పాటు ఆయురారోగ్యాలు మానసిక స్థైర్యం పెంపొందించడానికి వాతావరణ సమస్యతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి బీజాలు మెరుగుపడేందుకు రాజశ్యామల యాగం చేపట్టినట్లు శ్రీ విద్యా సర్వమంగళపీఠం పీఠాధిపతులు మురిపాక కాళిదాసు శర్మ యాజి తెలిపారు. గత నెల 25వ తేదీన యాగాన్ని ప్రారంభించి 18 రోజులు పాటు నిష్ట గరిష్టంతో వేద పండితులు నడుమ పూర్ణాహుతి కార్యక్రమం వరకు పవిత్ర హోమ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. బుధవారం జరిగిన పూర్ణాహుతి ముగింపు కార్యక్రమానికి పార్వతీపురం నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన బోనెల విజయ్ చంద్ర, మాజీ మున్సిపల్ వైస్ మిగతా 2లో



## ఎన్నికల వేళ దువ్వాడలో

# ప్రభుత్వ భూమి కబ్జా

**-గాజువాక తాసిల్దార్ కార్యాలయం వీఆర్వో అండతోనే కబ్జా**

**-లక్షలాది రూపాయలు ఆర్జనే ధ్యేయంగా**

గాజువాక,మేజర్ న్యూస్ ఎన్నికలవేళ వారికి కలిసి వచ్చింది దానికి తోడు గాజువాక తాసిల్దార్ కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న వీఆర్వో అండ మరింత ఉండడంతో భూ కబ్జాదారులు రెచ్చిపోయి ప్రభుత్వ భూమిని కబ్జా చేశారు. వివరాల్లోకి వెళితే జీవీఎంసీ 88 వ వార్డు దువ్వాడ లోనిగాంధీనగర్ సర్వే నంబర్ 107 గెడ్డను ప్రభుత్వ భూమిని కబ్జా చేశారు. అదే ప్రాంతంలో సంధ్యా నగర్ ఆర్చ్ దగ్గర ఉన్న సర్వేనెంబర్ 145 ప్రభుత్వ స్థలం భూ కబ్జాదారులు కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారు. ఈ భూకబ్జాలకు గాజువాక తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు సహకారంతోనే జరుగు తున్నట్లు పలువురు వాపో తున్నారు.కబ్జా కి పాల్పడ ుతున్న కబ్జాదా రులపై చర్యలు తీసు కోవలసిన అధికారులే మా మూలు మత్తులో పడి లక్షలాది రూపాయలను అర్జించి భూకబ్జాదారులకు సహ కరించ కపోవడంపై పలు అనుమానాలు వ్యక్త మ వుతున్నాయి. రెవి న్యూ అధికా రులు కాసుల కు కక్కుర్తి పడి చూసి చూడనట్లు



వ్యవహ రించడంతో పలు అనుమా నాల కు తావి స్తుంది. క బ్జా లు జరుగుతున్న ప్పటికీ తూతూ మంత్ర ముగా రెవెన్యూ అధికా రులు , జీవీ ఎం సీ సచివాల యం ప్లానింగ్ అది . కారులు వాటిని తొలగిం చడం అదును చూసి మరల నిర్మించుకోవడం కబ్జాదారులకు మిగతా 2లో

# అంతర్మథనంలో ఆ నలుగురు..!

(మొదటి పేజీ తరువాయి)

విశేషమేమిటంటే టీడీపీలో చేరిన వారంతా ఆ నలుగురు ఇంటి పేరు గల సొంత కుటుంబం వారే. చినబంటుపల్లి లో కోట్ల. వెంకట రావు తో విభేదించి ముగ్గురు అన్నదమ్ములు మాజీ ఎంపిపి కోట్ల.మోతీలాల్ నాయుడు, విశ్రాంత జిల్లా కేడర్ ఉద్యోగి కోట్ల. సుగునాకరరావు, మాజీ ఎంపీటీసీ కోట్ల.కృష్ణ మూర్తి నాయుడు టిడిపిలో చేరిపోయారు. అలాగే గర్భాం కి చెందిన ప్రస్తుత ఎంపిపి తాడ్డి వేణుగోపాల్ రావు తో విభేదించి వారి కుటుంబీకుడే దివంగత మాజీ ఎంపీపీ తాడ్డి. కృష్ణారావు కుమారుడు తాడ్డి చంద్ర శేఖర్ తన అనుచరులతో వైయస్ఆర్ పార్టీ నీ వీడారు. కాగా సోమలింగాపురం కు చెందిన మరొక నాయుకుడు.శిరివూరి. వెంకట రమణ రాజు ఉరఫ్ పెదబాబు తో విభేదించి శిరివూరి. వాసు రాజు కుటుంబం టీడీపీలో చేరిపోయింది. అలాగే బైరిపురం పంచాయితీలో మాజీ సర్పంచ్ పప్పల. కృష్ణ మూర్తితో విభేదించి,అదే సామాజిక వర్గానికి చెందిన పప్పల. కృష్ణ ఉరఫ్ మిల్లీ కృష్ణ కుడా తెలుగు దేశం పార్టీ లో చేరిపోవడంతో మెరకముడిదాం దేశం పార్టీలో బలం పెరిగి మంచి ఊపు వచ్చింది. అదే ఇప్పుడు అసెంబ్లీ అభ్యర్థి గెలువు కు దోహద పడు తుందని టీడీపి గంప డాసెలు పెట్టుకుంది. ఈ కోణంలో నే ఒకప్పటి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మెజారిటీ తగ్గిందని అందరూ భావిస్తున్నారు. ఇలా సొంత వర్గం వారే టీడీపీలో చేపోవడం తో ఈ రోజు చీపురుపల్లి అసెంబ్లీ ఎన్నికల లో తెలుగు దేశం గెలుపు దిశగా అడుగులు వేస్తోందని,ఎక్కడ చూసినా ఇవే మాటలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ఆ నలుగురూ ఇంతకాలం ఒకరిని భయపెట్టడమే తప్ప వారిని భయపెట్టే సాహసం చేసిన నాయకులే మండల అధికార పార్టీలో లేరని చెప్పాలి.అధికార పార్టీకి చెందిన ఆ ప్రథమ శ్రేణి నాయకులు నలుగురు చెప్పిన దానికి మెజారిటీ కార్య కర్తలు జీ హుజూర్ అనేవారు. ఒక వేళ ఎదురు తీరిన వారుంటే వారిని అసమ్మతి వర్గం లో తోసేసి ప్రతిపక్ష వారి కన్నా హీనంగా చూసేవారని ఆ అధికార పార్టీకి చెందిన ఒకరిద్దరు నాయకులు తమ మాటగా అభిప్రాయం వెళ్ళబుచ్చిన సంఘటనలూ ఉన్నాయి.

ఇదిలా ఉండగా అధిష్టానం ముందుగానే మేల్కొని వైయస్ఆర్ పార్టీలో ఆ నలుగురు లోటు లో ఉన్న ఓట్లు ను మరో నాలుగు పంచాయితీల జూనియర్లు తో భర్తీ,చేయించారని సమాచారం. దీంతో కొంత మేర ఆయినా నష్టాన్ని నివారించ గలిగామని, వైయస్ఆర్ పార్టీ కొంత ఊపిరి పీల్చుకున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి ఆ పార్టీలో అసమ్మతి చిచ్చు ఆ పార్టీలో ఎన్నికలు ముందు అలజడిని రేపిందనే చెప్పాలి

## ఎన్నికలవేళ దువ్వాడలో
# ప్రభుత్వ భూమి కబ్జా

పరిపాటిగా మారింది. కబ్జాదారులపై జీవీఎంసీ రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకుండా వారు ఇచ్చిన లక్షలాది రూపాయలను తీసు కుంటూ వారి జేబులు నింపుకుంటూ ప్రభుత్వ భూమి కబ్జా అవుతున్న చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనాకబ్జాదారులపై రెవిన్యూ , జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు .ఇకపైనైనా కబ్జాదారులపై కేసులు పెట్టి మరోసారి కబ్జాకు పాల్పడితే కేసులు తప్పవని భయపడేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని లేకుంటే జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ , ఆర్డిఓ కు ఫిర్యాదు చేసేందుకు వెనకాడమని స్థానికులు ,ప్రజాసంఘాల నాయకులు పలువురు అంటున్నారు. గాజువాక తాసిల్దార్ కార్యాలయం పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# ప్రజల సుభిక్షం కోసం రాజశ్యామల యాగం

(మొదటి పేజీ తరువాయి)

చైర్మన్ బి . జయబాబు, మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మజ్జి కృష్ణమోహన్ లు హాజరై ప్రత్యేక పూజలను చేపట్టారు. హోమ కార్యక్రమంలో వేద పండితులు మంత్రోచ్చారణ నడుమ పూజలు గావించి ఆశీర్వచనం పొందారు. కార్యక్రమం అంతర్భాగంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ మంత్రి కింజరాపు అచ్చెం నాయుడు ఫోన్లో పీఠాధిపతులతో మాట్లాడుతూ ప్రత్యేక పూజలు కోసం అడిగి తెలుసుకోవడంతో పాటు తన పార్టీ క్యాడర్ను ఉద్దేశించి సూచనలు చేశారు. శ్రీ విద్యా సర్వమంగళపీఠం లో చేపట్టిన ఏ కార్యక్రమం అయినా భక్తిశ్రద్ధలతో గావించి పూజలు నిర్వహిస్తే సత్ఫలితాలు వస్తాయని 2014 లో కూడా టీడీపీ అధికారంలోకి వస్తుందన్న సంకేతాలను పొందామని అలాగే రానున్న ఎన్నికల్లో కూటమి జయభేరి మోగించి మరోమారు చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారని అందుకు తగ్గ ప్రత్యేక పూజలు నిర్వహించాలని కోరడం జరిగింది. పీఠాధిపతి కాళిదాసు శర్మ పూర్ణాహుతి కార్యక్రమాన్ని ముగించి బోనెలకు ఆశీర్వచనం పలికారు ఈ సందర్భంగా గత కొద్దిరోజులుగా తాను చేపట్టిన జాతకరీత్యా పార్టీ ఆవిర్భావ సమయాన్ని బట్టి గడిచిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కోటమి అధికారంలోకి రావడం తథ్యమని చంద్రబాబు ముఖ్యమంత్రి పీఠం అదృష్టం రాష్ట్ర ప్రజల ఆకాంక్షగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో వేద పండితులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.

# 13 వ వార్డులో అనుమతులు లేకుండా భారీ షెడ్ నిర్మాణం

**- కార్పొరేటర్ భర్త సాయంతో ... స్నేహితుడు నిర్మాణం**

**- జీవీఎంసీ కి ఆదాయం గండి - చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న సచివాలయం సెక్రటరీ**



ఆరిలోవ, మే 15 ( మేజర్ న్యూస్) జీవీఎంసీ 13వ వార్డు పరిధి, దారపాలెం బి ఆర్ టి ఎస్ రోడ్డు ఆనుకుని ఉన్న సుమారు 3 వందల గజాల స్థలంలో స్థానిక కార్పొరేటర్ భర్త అతని స్నేహితుడు కోసం ఎటువంటి అనుమతులు తీసుకోకుండా భారీ కమర్షియల్ షెడ్డు కు ఆయనే అనుమతులు ఇచ్చారు. అక్కడ సచివాలయం కార్యదర్శి ఉదయ్ చూసి చూడనట్టుగా వ్యవహరించడం పై నగదు ముట్టినట్లుగా సమాచారం. ఓ పక్క కార్పొరేటర్ అండదండలు ఉండడంతో షెడ్ యజమాని రోడ్డుకు ఆనుకొని ఉన్న ఫుట్ పాత్ స్థలాన్ని కూడా వదల్లేదు. ఆ స్థల ధ్రువపత్రాలు సరైనవి కావని అసలు యాజమాని వేరేచోట ఉన్నారని, ఆ స్థలం నాది అంటూ ధ్రువపత్రాలు సృష్టించి షెడ్డు నిర్మాణం జరిపారు. జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పటికైనా స్పందించి అనుమతి లేకుండా నిర్మించిన షెడ్డు ను పూర్తిగా తొలగించాలని, తప్పుడు సర్వేనెంబర్ తో ధ్రువపత్రాలను సృష్టించారని ఆరోపణ ఉంది. దీనిపై జీవీఎంసీ కమిషనర్ స్పందించి నిర్మాణం చేపట్టిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని పలువురు కోరారు.

# అందరికీ కృతజ్ఞతలు

## -సీఎం రమేష్ భావోద్వేగ ప్రకటన..



**అనకాపల్లి , మే 15,సూర్య ప్రతినిధి:**

అనకాపల్లి పార్లమెంట్ కు జరిగిన ఎన్నికలలో ఉమ్మడి కూటమి బీజేపీ అభ్యర్థి గా పోటీ చేసిన సిఎం రమేష్ బుధవారం కృతజ్ఞతా పూర్వక ప్రకటన విడుదల చేసారు.తాను అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి గా అధిష్టానంతో ప్రకటించబడి అనకాపల్లి వచ్చినప్పటి నుంచి బీజేపీ నాయకులు కార్యకర్తలే కాకుండా,కూటమి పార్టీలైన టిడిపి, జనసేన నాయకులు,కార్యకర్తలు కూడా తనపట్ల చూపించిన అభిమానం మరచిపోలేనిదని అన్నారు.తన విజయాన్నీ కోరుతూ రాత్రీ,పగలూ తేడా లేకుండా కష్ట పడి పనిచేసిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనతో బాటు కూటమి అభ్యర్థుల విజయానికి కష్టించి పనిచేసిన మేధావులు,డాక్టర్లు,లాయర్లు,వివిధ సంఘాలు,అసోసియేషన్ లు,శ్రేయోభిలాషులు అందరికీ సిఎం రమేష్ ఆ ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజలకు ఋణపడి ఉంటాను..

మీడియా వారికి సైతం..

అలాగే ప్రారంభం నుంచి పోలింగ్ వరకూ తన ఎన్నికల ప్రచార కార్యక్రమాలను అద్భుతంగా కవర్ చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సిఎం రమేష్ ఆ ప్రకటన లో తెలిపారు.

# 2019 ఫలితాలు పునరావృతం

**- ఉత్తరాంధ్రలో వైసిపి ప్రభావం మరోసారి కనిపిస్తుంది- విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు**



**విజయనగరం కలెక్టరేట్, మే 15, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోను, ఉమ్మడి విజయనగరం జిల్లాలో 2019 ఫలితాలు పునరావృతం అవుతాయని వైసీపీ కో ఆర్డినేటర్, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) స్పష్టం చేశారు. బుధవారం మధ్యాహ్నం తన స్వగృహంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు పెద్ద ఎత్తున, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఉమ్మడి విజయనగరం జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ఎన్నికలు జరగడం సంతోషంగా ఉందన్నారు. అధికార యంత్రాంగం సమర్ధవంతంగా పనిచేసిందని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం తీవ్రంగా శ్రమించారని కితాబు ఇచ్చారు. ప్రతిపక్ష పార్టీల బెదిరింపులు, కుట్రలను లెక్కచేయకుండా పనిచేసారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధి వల్లే పార్టీకి మంచి పేరు వచ్చిందన్నారు. ఆయన్ని ప్రజలు బలంగా నమ్మడం కనిపించిందిని తెలిపారు. హామీలు నెరవేర్చి ఓటు అడిగిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు. మహిళలు ఆయన మీద ఉన్న నమ్మకంతో పెద్ద ఎత్తున పోల్గొని, ఓటు వేశారని తెలిపారు. ప్రజలను ప్రతిపక్ష పార్టీలు ఎంతగానో మభ్యపెట్టినా, వాటిని ప్రజలు పట్టించుకోలేదన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు రాష్ట్రంలో ప్రతిపక్షాలు కొన్ని హింసాత్మక ఘటనలకు పాల్పడ్డాయని తెలిపారు. జగన్ ముఖ్యమంత్రి అవ్వాలి అనే ఉద్దేశంతో ప్రజలు ఓటు వేశారని చెప్పారు. విజయనగరం జిల్లాలో అర్ధరాత్రి 3 గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. జిల్లాలో పోలింగ్ శాతం పెరగడం మరో శుభపరిణామమని తెలిపారు. పెరిగిన పోలింగ్ శాతంతో వైసీపీకి కలిసి వచ్చే అవకాశం ఉందన్నారు. ఉత్తరాంధ్ర లో మరోసారి వైసీపీ ప్రభావం కనిపిస్తుందని స్పష్టం చేశారు.

## గిరిజన పాత్రికేయుల సంఘం నుండి
# వైదొలిగిన జి మోహన్ రావు

పాడేరు: మే 15:మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సేవా సంఘం పాడేరు మండల పాత్రికేయుడు జి మోహన్ రావు, సంఘం నుండి స్వచ్ఛందంగా వైదొలిగారు. గత కొన్ని సంవత్సరాలుగా సంఘంలో సభ్యులుగా కొనసాగుతూ వ్యక్తిగత కారణాలు రీత్యా సంఘం నుండి వైదొలుగుతునట్లు సంఘ అధ్యక్ష,కార్యదర్శి లకు ఆయన తెలియజేసిఉన్నారు. తన అభ్యర్థన్ని సంఘం అంగీకరించింది . కావున నేటి నుండి సంఘ కార్యకలాపాలలో గాని సంఘం పేరు వినియోగించడంలో గాని, సంఘనికి వ్యతిరేకంగ వ్యవహరించడం గాని, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకుపాల్పడ్డ%శీ%గాని చేస్తే సంఘానికి గాని సంఘ సభ్యులకు గానీ ఎటువంటి సంబంధం లేదని తెలియజేస్తున్నాము. ఆయన వ్యక్తిగత సౌలభ్యాన్ని సంఘం బాధ్యత వహించదని గిరిజన పాత్రికేయుల సంఘం అధ్యక్షులు చెండా. వెంకటరమణ ,కోశాధికారి, టి.సునీల్ కుమార్ తదిరులు ఒక ప్రకటనలో తెలిపారు.

## భీమిలి నియోజకవర్గంలో అవంతి గ్రూపు రాజకీయాలు వల్ల వైసీపీకి తీవ్ర నష్టం.

**మీడియా సమావేశంలో మాజీ ఎంపీపీ గోపిబాబు.**



పద్మనాభం, మే 15, మేజర్ న్యూస్: భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు గ్రూపు రాజకీయాలు నడపడం వల్లే తమతో పాటు చాలామంది వైసీపీ నాయకులు పార్టీని వీడి టీడీపీలో చేరారని పద్మనాభం మాజీ ఎంపీపీ గోపిబాబు అన్నారు. దీంతో పార్టీకి తీవ్ర నష్టం జరిగిందని ఆయన ఆరోపించారు. బుదవారం అనంత పద్మనాభస్వామి సేవా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ఏతప్పు చేయకుండా గత ఎమ్మెల్యే కర్రి సీతారాము,ప్రస్తుత ఎమ్మెల్యే అవంతి తమపై కక్షసాదింపు చర్యలు చేపట్టారని ఆయన ఆరోపించారు.అవంతి పద్మనాభం మండలంలో తారా స్థాయిలో గ్రూపు రాజకీయాలు చేయడంతో పార్టీ ఓటమి అంచుకు చేరుకుందని ఆయన దుయ్యబట్టారు. తన వల్ల పార్టీకి నష్టం జరగలేదు కాబట్టే తనను పార్టీ అధిష్టానం సస్పెండ్ చేయలేకపోయిందని ఆయన అన్నారు. అలాగే తనపైన ఎస్.సి,ఎస్.టి.కేసులు పెట్టి కక్షసాధించారని ఆయన ఆరోపించారు.అలాగే ల్యాండ్ పూలింగ్ పథకంలో బాగంగా పేదల భూములను కబ్జా చేసిన జెడ్పీటీసి గిరిబాబుకు,పి.ఆర్.పి.నాయకలకు అవంతి కొమ్ముకాసారని ఆయన ఆరోపించారు. అలాగే అవంతి మాదిరిగా పార్టీలు మార్చే సంస్కృతి తనకు లేదని ఆయన విమర్శించారు. అయితే పద్మనాభం మండలంలో 18 గ్రామ పంచాయతీలలో టీడీపీకి సుమారు ఐదు వేల ఓట్లు టీడీపీ అభ్యర్థి గంటాకు మెజారిటీ వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేసారు. అయితే ఇటీవల పోలింగ్ రోజున తాను రోడ్డుపై వెల్లినపుడు రెడ్డిపల్లి గ్రామ నాయకుల అడ్డగించిన వారపై సీ.పి.కి ఫిర్యాదు చేస్తారని ఆయన అన్నారు.

# చెక్కు పంపిణీ చేసిన జిల్లా ఎస్.పి.ఎం.దీపిక



**విజయనగరం క్రైమ్, మే 15, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా పోలీసుశాఖలో హోంగార్డుగా పనిచేస్తూ పార్వతీపురం మన్యం ఆర్టీఏ విభాగంలో విధులు నిర్వహిస్తూ, ఇటీవల హార్ట్ స్ట్రోక్ తో మరణించిన కే.మహేశ్వరరావు సతీమణి కే.ధనలక్ష్మికి హోంగార్డులు "చేయూత" గా అందించిన ఒక్క రోజు అలవెన్స్ రూ.3.20 లక్షల చెక్ ను జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ఐపిఎస్ మే 15న జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీసు సూపరింటెండెంట్ ప్రభాకరరావు, హోం గార్డు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరం
# విజయ వంతం చేయాలి



..., మే 15, మేజర్‌న్యూస్: ఈ నెల 15 నుంచి జూన్ 7 వరకు వేసవి విజ్ఞాన శిబిరం విజయ వంతం చేయాలని విశ్రాంతి మండల విద్యా శాఖాధికారి మండాది సత్య నారాయణ పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వేసవి తాపం నుంచి ఉపశమనం కోసం గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేస్తే విజ్ఞానం పెరుగుతుంది అని ఆయన అన్నారు. అందుకు సంభందించి ఇతి హాస పురాణ కాలక్షేపం కథలు హాస్య కథలు బాల మిత్ర కథలు వంటి పుస్తకాల ద్వారా తగిన జ్ఞానం సంపాదించు కోవచ్చు నని ఆయన అన్నారు. అలాగే స్థానిక గ్రంథాలయ అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు పోటీతత్వం కలిగే పుస్తకాలు తో పాటు క్విజ్ పోటీలు ఆటల పాటల పోటీలు గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే స్థానిక అంగన్వాడీ కేంద్రం -5. కార్య కర్త వై .శ్రీదేవి పలు సూచనలు సలహాలు అందించారు. కార్య క్రమంలో వారితో పాటు. సచివాలయం ఇంజనీరు అసిస్టెంట్ శ్రీ రాములు విద్యార్థులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల పని కల్పించాలి

**మాకవరపాలెం, మే 15, మేజర్‌న్యూస్:** ఉపాధి కూలీలకు వంద రోజులు పనులు కల్పించాలని ఎంపిడిఒ చంద్రరావు ఉపాధి పథకం సిబ్బందికి ఆదేశించారు. మండలంలోని తామరం, మాకవరపాలెంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మస్టర్ షీట్లను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఎంత పని చేస్తే గిట్టుబాటు కూలీ వస్తుందో కూలీలకు అవగాహన కల్పించాలన్నారు. పని ప్రదేశాల్లో టెంట్లు, తాగునీరు లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతీ కూలీకి వంద రోజులు పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# అల్లూరి పార్కులో మే పుష్పాలు



గొలుగొండ, మే 15, మేజర్‌న్యూస్: గొలుగొండ మండలం కృష్ణదేవిపేట అల్లూరి సీతారామరాజు పార్కులో మే పుష్పాలు పర్యాటకులను కనువిందు చేస్తున్నాయి. ప్రతీ ఏటా మే నెలలో పూసే ఈ పుష్పాలు ఈ పార్కులో ఉండటంతో పార్కు అందాలను మరింతగా ఆకర్షించేలా పువ్వులు దర్శనమిస్తున్నాయి. దీంతో పర్యాటకుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.

# విజయస్ఫూర్తి

**లెండి ఇంజినీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూంలో ఈవీఎంలు**



విజయనగరం: విజయనగరం జిల్లాలో 15,62,921 మంది ఓటర్లకు ఏడు నియోజకవర్గాల్లో సోమవారం జరిగిన పోలింగ్‌లో 12,71,173 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. జిల్లా సగటు పోలింగ్ శాతం 81.33గా నమోదైంది. పురుషులు 7,70,805 మందికి 6,26,307.. మహిళలు 7,92,038 మందికి 6,44,844 మంది ఓట్లు వేశారు. మూడో తరం వారు 78 మందికి 22 మందే వినియోగించుకున్నారు.

స్ట్రాంగ్ రూంలకు పటిష్ఠ భద్రత

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ఓటింగ్ ప్రక్రియ ముగిసింది. ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు. చీపురుపల్లి, రాజాం, నెల్లిమర్ల, ఎస్.కోట, గజపతినగరం నియోజకవర్గాలకు సంబంధించి లెండి ఇంజినీరింగ్ కళాశాలలో, విజయనగరం, బొబ్బిలి నియోజకవర్గాలకు చెందిన వాటిని జేఎన్‌టీయూ గురజాడ విశ్వవిద్యాలయంలోని స్ట్రాంగ్ రూంలలో పెట్టారు. ఈ ప్రక్రియను మంగళవారం జిల్లా ఎన్నికల అధికారిణి నాగలక్ష్మి, నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు హనీష్ చాబ్రా, తలాత్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్లా పర్యవేక్షించారు. పటిష్ఠమైన భద్రతతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ దీపిక ఎం.పాటిల్ తెలిపారు. జేసీ కార్తీక్, సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్ పాల్గొన్నారు.

## 19వ వార్షికోత్సవ వేడుక జీ మహోత్సవం

విశాఖపట్నం 15 మే, మేజర్‌న్యూస్: ఆసక్తికరమైన కథలతో, ఆకట్టుకునే కథనాలతో సాగుతున్న సీరియల్స్తో పాటు భిన్నమైన కాన్సెప్ట్లతో రూపొందుతున్న రియాలిటీ షోలు, ప్రత్యేక కార్యక్రమాలతో ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతున్న జీ తెలుగు విజయవంతంగా 19వ సంవత్సరాలు పూర్తి చేసుకుందని మీడియా ప్రతినిధి తెలిపారు. సరికొత్త కార్యక్రమాలతో అన్ని వయసుల ప్రేక్షకులను అలరించడమే లక్ష్యంగా సాగుతున్న జీ తెలుగు 19 వసంతాల వేడుక అంగరంగ వైభవంగా జరిగిందని 19వ వార్షికోత్సవ ప్రత్యేక కార్యక్రమం జీ మహోత్సవం మే 19న సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానున్నదని తెలిపారు. ఈ వేడుకలో జయప్రద, రమ్యకృష్ణ, కాజల్ అగర్వాల్ వంటి ప్రముఖ సెలబ్రిటీలు పాల్గొన్నారని 19 ఏళ్ల ప్రయాణం గురించి యాంకర్లు రవి, సిరి ఆసక్తికర విషయాలను పంచుకున్నారని. సీనియర్ జట్టుకి జయప్రద, జూనియర్ జట్టుకి రమ్యకృష్ణ నాయకత్వం వహించారని . ఈ ఇద్దరి గ్రాండ్ ఎంట్రీతో ఘనంగా మొదలైన పోటీడ్రామా జూనియర్స్ అంత్యాక్షరి స్కిట్, 1980, 1990 దశకాల్లోని హీరో హీరోయిన్ల గెటప్లతో సాగిన ప్రదర్శనలతో ఆసక్తికరంగా సాగిందన్నారు. ఈవేదికపై డ్రామా జూనియర్స్ పిల్లల అద్భుత ప్రదర్శనతో కె.విశ్వనాథ్, చంద్రమోహన్, శరత్ బాబు వంటి తెలుగు సినిమా దిగ్గజ కళాకారులకు నివాళు లు అర్పించారన్నారు వైభవంగా జరిగిన ఈ కార్యక్రమం పాత, కొత్త, గతం, వర్తమానాన్ని ఏకతాటిపైకి తెచ్చిందని . ఈ వేడుక జీ తెలుగు 19 సవంవత్సరాల విజయవంతమైన ప్రయాణానికి ప్రతీకగా నిలిచిందన్నారు

## ప్రతి చిన్నారికి టీకా తప్పనిసరి

### జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి నారాయణరావు



**పార్వతిపురం రూరల్, మే 15, మేజర్‌న్యూస్:** పుట్టిన చిన్నారికి తప్పనిసరిగా టీకాలు వేయించాలని అప్పుడే వారిలో అనేక వ్యాధుల బారిన పడకుండా కాపాడగలమని జిల్లా ఇమ్యూనికేషన్ అధికారి నారాయణరావు అన్నారు. మండలంలోని బాలగుడబ గ్రామంలో వ్యాధినిరోధక టీకా కార్యక్రమాన్ని బుధవారం తనిఖీ చేశారు. షెడ్యూల్ ప్రకారం టీకాకు అర్హులైన పిల్లలు, గర్భిణీలకు, గడువు తేదీలలోపు వెయ్యాలని అన్నారు. రికార్డులను పరిశీలించారు. సకాలంలో టీకాలు వేయాలని, వ్యాక్సిన్ పరిమితి చూసి వేయ్యాలని అన్నారు. గ్రామంలో ప్రతి పిల్లలు టీకాలు పూర్తయిన వెంటనే రికార్డులో నమోదు చేయ్యాలని సిబ్బందిని ఆదేశించారు. అదే విధంగా తల్లితండ్రులు కూడా తమ పిల్లలకు సమయానికి టీకా వేయించాలని, సరియైన పోషకాహారం అందించాలని, ఎండలలో పిల్లలను తిరగనివ్వరాదని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జయ గౌడ్, నాగమ్మ ఎఎన్ఎం రామలక్ష్మి, సిహెచ్ఓ జగదీష్, సిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

### పూర్ణాహుతి కార్యక్రమంలో

## పాల్గొన్నా తెదేపా శ్రేణులు

### రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు ఖాయం.. బోనెల



**పార్వతిపురం రూరల్, మే 15, మేజర్‌న్యూస్:** పట్టణంలో శ్రీ విద్య సర్వమంగళ పీఠంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న శ్రీ రాజ శ్యామల యాగం, పూర్ణాహుతి కార్యక్రమంలో తెదేపాశ్రయులు పాల్గొన్నారు . నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్ నారాయణ, తెలుగుదేశం నాయకులు మజ్జి కృష్ణమోహన్, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కలు చెల్లించారు. బుధవారం జరిగిన ఈ పూర్ణాహుతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెదేపా రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చం నాయుడు పాల్గొన్నప్పటికీ పలు కారణాల మూలంగా ఆయన రాకపోవడంతో మిగిలిన కార్యక్రమాన్ని వేదమంత్రోత్సాహరణ మధ్య వేద పండితులు చేతుల మీదుగా పూర్తి చేశారు. అనంతరం అచ్చం నాయుడు ఫోన్లో శ్రీ సర్వదేవి మంగళ పీఠం వ్యవస్థాపకులు మురుపాక కాళిదాసు శర్మ యాజి తో మాట్లాడుతూ, శ్రీ విద్య పీఠంలో గతంలో ఈ కార్యసిద్ధి కోసం కంకణం కట్టుకొని పూజలు యాగాలు నిర్వహించాము అవన్నీ మంచి ఫలితాలు ఇచ్చాయని నేడు రాష్ట్రం అభివృద్ధివైపు అడుగులు వేయాలని ఆకాంక్షతో యాగం తలపెట్టమని తెలిపారు. 2024 కూడా తెలుగుదేశం విజయంతో రావడం జరిగింది, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, పార్వతిపురం స్థానిక దుర్గ చెట్టు వద్ద కొలువై ఉన్న శ్రీ విద్య సర్వమంగళ దేవి దివ్య ఆశీస్సులు కలగాలని పీఠాధిపతి మురపాక కాళిదాసు శర్మ యాజి తల్లి అనుగ్రహం నాయకులు అందరికీ కలగాలని, రాబోయే ఉమ్మడి ప్రభుత్వం రాష్ట్రధికారాన్ని చంద్రబాబు నాయుడు సుభిక్షమైన పరిపాలన అందజేస్తారని అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### ఏపిఆర్ఎస్‌లో మంచి ఫలితాలు

## సాధించిన మాడుగుల విద్యార్థులు



**మాడుగుల, మే 15, మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగిన ఏపిఆర్ఎస్, ఏపిఆర్‌జెసి ఫలితాలను మంగళవారం రాత్రి విడుదల చేయగా రాష్ట్ర స్థాయిలో మంచి ఫలితాలను మాడుగుల వీనస్ కోచింగ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని ఇన్సిట్యూట్ కరస్పాండెంట్ తాళపురెడ్డి నాగ చంద్ర తెలిపారు. పెదపూడి త్రిపుర. (సెంటెన్స్ స్కూల్ మాడుగుల) ఎపిఆర్‌యస్ రాష్ట్ర స్థాయి 6వ ర్యాంక్ సాధించింది. వేపాడ పూర్ణ చంద్ర రావు (జిల్లా పరిషత్ పాఠశాల మాడుగుల) ఎపిఆర్‌జెసి రాష్ట్ర స్థాయిలో 16వ ర్యాంక్, ఏడాకుల పావని (జిల్లా పరిషత్ పాఠశాల మాడుగుల) ఏపీఆర్‌జెసి రాష్ట్ర స్థాయి 51 ర్యాంక్, కటకం జయంత్ (సెంటెన్స్ పాఠశాల మాడుగుల) ఏపీఆర్‌జెసి రాష్ట్ర స్థాయి 184 ర్యాంక్, దాసరి రామచరణ్ (జిల్లా పరిషత్ పాఠశాల మాడుగుల) ఏపిఆర్‌జెసి రాష్ట్ర స్థాయి 342 ర్యాంక్, తామరపల్లి హేమన్య(జిల్లా పరిషత్ మాడుగుల) ఏపీఆర్ఎసి రాష్ట్ర స్థాయి 670 ర్యాంక్, చింతపల్లి హైమవతి(సెంటెన్స్ పాఠశాల మాడుగుల) ఏపిఆర్‌జెసి రాష్ట్ర స్థాయి 1043 ర్యాంక్ సాధించారు. వీరందరు ఈ నెల 20వ తారీఖున గుంటూరులో జరగబోవు కౌన్సెలింగ్‌కు వెళ్ళబోతున్నారని నాగచంద్ర తెలిపారు.

### 200 ఎకరాల్లో ఆర్టికల్చర్

## అభివృద్ధి ఉపాధి హామీ

### : ఏపీ డి జనార్ధన్ రావు



**రామభద్రపురం, మే 15, మేజర్‌న్యూస్:** మండలంలో 200 ఎకరాల్లో ఈ ఏడాది ఆర్టికల్చర్ అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని ఉపాధి హామీ పథకం డైరెక్టర్ టి జనార్ధన్ రావు తెలిపారు మండల ఉపాధిహామీ కార్యాలయం లో బుధవారం విలేకరులతో మాట్లాడారు వీటిలో ఎస్సీ ఎస్టీ లబ్దారులకు 100 ఎకరాల్లో తోటలో పెంపకం చేపడునట్లు తెలిపారు రెండు సంవత్సరాల్లో కాలంలో ఒక లక్ష 13 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు వంద రోజులు పని కోసం ప్రణాళిక రూపుదిద్దించమని ఎస్సీ ఎస్టీ వికలాంగులకు 100% పని కల్పించాలని సూచించారు కొలతలు ప్రాప్తికి పనులు చేపట్టాలని సరాసరి కూలీకి కింద 300 రూపాయలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు ఏడాది అమృత సరోవర్ ట్యాంకులు ఫారం ఫాన్స్ రింగ్టించేలేలునిర్మాణాలు చేపట్టాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీవో జి త్రినాధరావు ఈసీ సత్యనారాయణ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీను సిబ్బంది పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతా ఏర్పాట్లు తనిఖీ

### తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ విక్రాంత్ పాటిల్

**పార్వతీపురం, మే 15, మేజర్‌న్యూస్:** ఉద్యాన కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం ల వద్ద భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్, పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ బుధవారం తని ఖీ చేశారు. స్ట్రాంగ్ రూంలకు కల్పించిన మూడంచెల భద్రత, బందోబస్తు పరిశీ లించారు. మొదటి స్థాయిలో స్థానిక పోలీసులు, రెండవస్థాయిలో రాష్ట్ర సాయుధ బలగాలు, మూడవ స్థాయిలో కేంద్ర సాయుధ బలగాల పహారా ఏర్పాటు చేశా రు. రేయింబవళ్ళు పహారాతో పాటు సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. అప్రమ త్తంగా ఉండాలని భద్రతా అధికారులకు తెలిపారు. భద్రతా ఏర్పాట్లు తనిఖీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మరియు అరకు పార్లమెంటరీ నియోజ కవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి ఎస్ ఎస్ శోబిక, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు సాలూరు శాసనసభ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి సి విష్ణుచరణ్, ఎస్డిసి ఆర్ వి సూర్యనారాయణ, అదనపు ఎస్పీ డా ఓ దిలీప్ కిరణ్, చినమేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి మంగరాజు, తదితర అధికారులు పాల్గొన్నారు.



# గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరము కార్యక్రమం నిర్వహణ



### - గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు వెల్లడి

### - అధిక సంఖ్యలో పాల్గొంటున్న విద్యార్థులు

**గరుగుబిల్లి, మే 15, మేజర్‌న్యూస్:** రాష్ట్ర పౌరగ్రంథాల యశాఖ సంచాలకులు ప్రసన్నకుమార్ ఉత్తర్వులు మేరకు ఉమ్మడి విజయనరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మి ఆదేశాలు మేరకు మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం బుధవారం నుండి ప్రారంభమైంది. జూన్ నెల 7వ తేది వరకు వేసవి విజ్ఞాన శిబిరమును నిర్వహించ నున్నామని మండల కేంద్రము శాఖా గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు జూన్ 11వ తేదీవరకు వేసవి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో ముందుగా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కలిసి గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనేలా చర్యలు చేపట్టామన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలువినుట , పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు, ఆటల పోటీలు, తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని మధుసూద నరావు పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరమును సద్వి ని యోగం చేసుకోవాలని కోరారు.

# భూమికి సారవంతం నవధాన్యాలుతోనే సాధ్యం

### జిల్లా ప్రకృతి వ్యవసాయం డీపీఎం పి షణ్ముఖరాజు వెల్లడి

**గరుగుబిల్లి, మే 15, మేజర్‌న్యూస్:** భూమికి సారవంతం నవధాన్యాలతోనే సాధ్యమని జిల్లా ప్రకృతి వ్యవసాయం డిపిఎం పి షణ్ముఖరాజు అన్నారు. మండలంలోని సంతోషపురం పంచాయతీ ఖడ్గవలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు ఈ ఖరీఫ్ సీజన్ లో వేసు కోవడానికి సిద్ధంగా ఉన్న నవధాన్యాలును బుధవారం పరిశీలించారు. ఈసందర్బంగా రైతులలో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు భూమిని సారవంతం చేసుకోవడానికి, ఆదిక దిగుబడులు సాధించడానికి, నేలలో నీటితేమను నిల్వ చేసుకోవడానికి, 20 నుంచి 30 విత్తన రకాలైన మిశ్రమం కలిగిన, నవ ధాన్యాలు వేసుకుని 45 రోజుల్లోగా భూమిలో కలియదున్ని వేయడం వలన ప్రదాన పంటకు అవసరమైన సూక్ష్మ స్థూల పోషకాలు సమృద్ధిగా లభిస్తాయన్నారు. పురుగులు , తెగుళ్ళు తట్టుకొనే సామర్థ్యం కలిగి ఉంటాయని, పెట్టుబడులు తగ్గించ్చు కోవడానికి, దిగుబడులు సాధించడానికి ఉపయోగకరంగా వుంటాయ న్నారు. పశువుల ధానాకు , ఇంటి అవసరాలకు ఆకు- కాయకూరలు లభ్యమవు తాయని పేర్కొన్నారు. జిల్లాలోని 15 మండలాలలో నవధాన్యాలు వేసుకోవడానికి రైతులను, కార్యకర్తలను సిద్ధం చేయడం జరుగుతుందని, వరి, రాగి వేసే రైతులు శ్రీ పద్ధతిలో వేసుకోవడం వలన అదిక దిగుబడులు సాధించడానికి ఆస్కారం కలుగుతుందని రైతులకు వివరించారు. పంట పొలాల గట్లు పై చిక్కుడు, బెండ, బీర, బంతి మొదలగునవి వేసుకోవడం వలన అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఎ గొళ్ళ అన్నపూర్ణ, మండల ప్రకృతి వ్యవసాయం ఇన్చార్జి వి పోలినాయుడు, బి ధనుంజయ, ఎన్ ప్రసాద్ , రైతులు ఎరుకునాయుడు, పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.



# పారాపురం రిజర్వాయర్‌లో బాలుడు పడి మృతి



**కొత్తూరు, మే 15, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో మంగళవారం వారం సాయంత్రం తన తల్లి తో స్నానానికి వెళ్లి, ఆకస్మాతుగా మునిగి పోయి మృతి చెందాడు. ఆమదాలవలస నియోజకవర్గం బూర్జ గ్రామానికి చెందిన జయమ్మ తన కుమారుడు తో కలసి తన స్వగ్రామమైన కొత్తూరులో ఓటు వేయడానికి కొత్తూరు వచ్చింది. ఓటు వేసిన మరునాడు కుమారుని తో కలసి పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు స్నానానికి వెళ్ళింది.రిజర్వాయర్ లోనికి దిగి స్నానం చేస్తున్న సమయంలో అభి (13) లోతు గమనించక మునిగిపోతున్నప్పుడు అభి తల్లి జయమ్మ కాపాడాలని కేకలు వేసినట్లు స్థానికులు చెబుతున్నారు. ఆ సమీపంలో ఉన్న కొంతమంది సహాయంతో జయమ్మ కుమారునికి బయటకు తీసిన వెంటనే చికిత్స కోసం స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స చేసిన ఫలితం లేకపోవడం తో మృతి చెందాడు. పోలీసులకు అందిన పిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసునమోదు చేశారు శవ పంచ నామా అనంతరం శవాన్ని పోస్ట్ మార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

# వయోజనుల బీసీజీ టీకా కార్యక్రమము విజయవంతం చేయాలి

### డా. సీతల్ వర్మ

**కొత్తవలస, మే 15, మేజర్‌న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నేటి నుండి 16మే నుంచి వయోజనులకు క్షయవ్యాధి నివారణ కొరకు బీసీజీ టీకాలు వేయటం జరుగుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సీతల వర్మ తెలియజేశారు. పీహెచ్‌సీ పరిధిలో 13 కేంద్రాలలో రోజుకి 70 మందికి ఒకొక్క టీం 500 మంది చెప్పున టీకాలు వేయుటకు నిర్దేశించి నట్లు ఆమె తెలిపారు . ప్రధానంగా 18 సం వయసు నిండిన వారు ఈ టీకాలు అర్హులు. ముఖ్యంగా పాత క్షయ (టీబీ) రోగులు, 2సం నిండిన క్షయ రోగుల కుటుంభ సభ్యులు, మధుమేహ వ్యాధి గ్రస్తులు, ధూమపానం చేయువారు, 60 సం వయసు దాటిన వారు, ఎత్తుకు తగ్గ బరువు లేని వయోవృద్ధులు తప్పక ఈ బీసీజీ టీకా తప్పనిసరిగా వేసుకోవలని . అదేవిధంగా 0. గర్భిణీలుకు, బాలింతలకు, హెచ్ఐవీ ఎయిడ్స్, కాన్సర్, అవయవ మార్పిడి చేసుకున్నవారు, ఆరు మాసాల్లో రక్త మార్పిడి చేసుకున్నవారు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడువారు, ప్రస్తుతం జ్వరం, దగ్గు, బరువు తగ్గటం వంటి వారి గురుంచి తెలుసు కొని పరీక్షలు అనంతరము ఈ టీకా వేయవ లెను. సమాజంలో ఈ వ్యాధి గాలి ద్వారా ఒకరినించి ఒకరికి వ్యాపి స్తుంది. కావున వ్యాధిని నివారిం చడానికి, వ్యాధి తీవ్రత తగ్గించ టానికి ఈ టీకా వేసుకోవటం చాలా ముఖ్యం. కావున గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఈ కార్యక్ర మము పై ప్రజలకు అవగాహన కలిగించాలి అని. ఈ టీకాల కార్యక్రమ ములోఆరోగ్య సిబ్బందికి సహకరించి విజయవంతం చేయాల ఆమె కోరారు.



# తగ్గిపోతున్న చెరువుల ఆయకట్టు

### - ఆక్రమణ వలనే ఈ దుస్థితి

### - అయినా పట్టించుకోని రెవెన్యూ, జల వనరుల శాఖ అధికారులు



**పూసపాటిరేగ, మే 15, మేజర్‌న్యూస్:** మండలంలోని రెవిన్యూ గ్రామాల పరిధిలో ఉన్న పలు చెరువులు ఆక్రమణలకు గురవుతున్న అధికారులు పట్టించుకోలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆక్రమణలు ఎక్కువగా జరుగుతున్నందున చెరువు ఆయుకట్టు పరిమాణం తగ్గిపోయి పంటల సాగు విస్తీర్ణం కూడా తగ్గిపోతుందన్న ఆందోళన రైతుల్లో వ్యక్తం అవుతున్నాయి. మండల కేంద్రమైన పూసపాటిరేగలో పెద్ద చెరువు పలు ఆక్రమణలకు గురైన జల వనరుల శాఖ అధికారులు నిమ్మకు నీరు ఎత్తే విధంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే కొందరు స్థలాలను ఆక్రమించి గృహ నిర్మాణాలు చేపట్టగా, మరి కొందరు నెమ్మ నెమ్మదిగా ఆక్రమించుకొని ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకుంటున్నారు. మరి కొందరు అయితే పెద్ద చెరువును ఆక్రమించేందుకు చట్టాలను సైతం కబ్జాదారులు విడిచిపెట్టడం లేదు. అదే విధంగా సమీపంలో ఉన్న గడ్డవాగును కూడా కొందరు కబ్జా కారులు ఆక్రమించి సాగు చేసేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పసుపం గ్రామ రెవెన్యూ పరిధిలో కూడా ఉన్న చెరువులో భారీగా ఆక్రమణలకు గురవుతూనే ఉన్నాయి. స్థలాన్ని కబ్జా చేయడంతో మరికొందరు ఇదే అదునుగా భావించి చెరువును ఆక్రమించి సాగు చేసేస్తున్నారు. ఇదే విషయాన్ని ఆ గ్రామానికి చెందిన సర్పంచ్ మండల సర్వ సభ్య సమావేశంలో కూడా ప్రస్తావించిన అధికారుల పట్టించుకోలేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గోవిందపురం రెవిన్యూ పరిధిలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. గొకవాణి గడ్డ రిజర్వాయర్ కు సంబంధించిన స్థలాలను కొందరు నాయకులు కబ్జాలకు పాల్పడి ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చోడమగ్రహారం పంచాయితీ పోరం గ్రామ రెవెన్యూ పరిధిలో కూడా చెరువును కబ్జా చేసి భూములను వరకట్టి ఏకంగా తోటలనే సాగు చేస్తున్న ఇరిగేషన్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పై పలు అనుమానాలకు తావిస్తోంది. లంకల పరిపాలన సమీపంలో ఉన్న చెరువులో కూడా ఓవైపు ఉపాధి హామీ పనులు జరుగుతుండగా మరోవైపు అదే భూములను కబ్జా చేస్తూ వ్యవసాయ భూములుగా మార్చేస్తున్న అధికారులు కిమ్మమనడం లేదు లేదు అధికారులు ఎప్పటికైనా స్పందించి ఆక్రమిత స్థలాలను స్వాధీనం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### ఎన్నికల డ్యూటీ సర్టిఫికెట్లను

## తక్షణమే జారీ చేయాలి

### ఎపిటిఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు




**బొబ్బిలి, మే 15, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొన్న వెకేషన్ డిపార్ట్మెంట్ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్లను తక్షణమే జారిచేయాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక ఎన్జీవో హోమ్ నందు ఫెడరేషన్ జోనల్ సమావేశాన్ని బొబ్బిలి మండల శాఖ అధ్యక్షులు సి హెచ్ ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జె సి రాజు మాట్లాడుతూ ఎఫ్ ఆర్ 82 మరియు జి ఓ నెం 114 ప్రకారం వేసవి సెలవుల్లో ఎన్నికల విధులు నిర్వహించే ఉపాధ్యాయులు సంపాదిత సేవలకు అర్హులని, శిక్షణా తరగతులు మరియు విధుల్లో ఎన్ని రోజులు పాల్గొంటే ఆమేరకు దామాషా పద్ధతిలో సంపాదిత సెలవులకు అర్హులు అవుతారని అన్నారు. అందుకోసం ఆయా నియోజక వర్గ రిటర్నింగ్ అధికారులు ఎన్నికల డ్యూటీ సర్టిఫికెట్ జారిచేసేలా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రొసీడింగ్స్ ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కౌన్సెలర్ పద్మావతి మాట్లాడుతూ డ్యూటీ సర్టిఫికెట్ల జారీ విషయాన్ని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి, జిల్లా ఎన్నికల అధికారికి కూడా ఎపిటిఎఫ్ లిఖితపూర్వకంగా ప్రాతినిధ్యం చేసిందని ఈ సందర్భంగా ఆమె తెలియ చేశారు. అనంతరం వచ్చే విద్యా సంవత్సరంలో ఆకాడమిక్ పరంగా ప్రభుత్వానికి ప్రాతినిత్యం చేయాల్సిన విషయాలపైచర్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు బంకురు జోగి నాయుడు, సి పి ఎస్ జిలా ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య వివిద మండలాల భాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సిబిఎస్ ఈ బోర్డు పరీక్షల్లో

## గ్లోబూల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**రామభద్రపురం, మే 15, మేజర్‌న్యూస్:** సీబీఎస్ఈ బోర్డు పరిక్షల్లో గ్లోబల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని గోబుల్ స్కూల్ చైర్మన్ బాల వెంకటరమణ తెలిపారు గింజి భరత్ 97% కోర్టు 500 మార్కులకు 487 మార్కులు సాధించి డివిజన్ స్థాయిలో మొదటి ర్యాంకు జిల్లాస్థాయిలో 200 ర్యాంకు సాధించారని చైర్మన్ హర్షం వ్యక్తం చేశారు ప్రతిభ కనబరిచిన స్కూల్ విద్యార్థిని స్కూల్ కరస్పాండెంట్ పాల వెంకటరమణ చంద్రమోహన్ ప్రిన్సిపాల్ ఈ సంధ్య ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులను అభినందించారు ఈ పరీక్షలు ఎవరికి సాధ్యం కానీ విధంగా 100% సాధించి మొత్తం 21 మంది విద్యార్థులు 11 మంది విద్యార్థులు 400 మార్కులు పైగా సాధించారు ముగ్గరు తెలుగులో వందకు వంద మార్కులు సాధించారు అని తెలిపారు.

### ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్,

## కాలేజీల గుర్తింపు రద్దు చేయండి

### - వేసవి సెలవుల్లో అదనపు తరగతులు

### - తరగతి ప్రమోషన్ల పేరిట అదనపు ఫీజు వసూల్

### - పాఠశాల ఆవరణలోని పుస్తకాల షాపులు

### - నీరుగారుస్తున్న విద్యాహక్కు చట్టం



**నరసన్నపేట, మే 14, మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు వేసవి సెలవుల్లో అదనపు తరగతుల పేరు తో తరగతులు నిర్వహిస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గంగు మన్మధరావు ఒక ప్రకటనలో తెలిపారు. అదనపు తరగతులు నిర్వహించే స్కూల్స్, కాలేజీలపై డి.ఈ.ఓ, ఆర్.ఐ.ఓ లు ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్పందించి వేసవి సెలవుల్లో అదనపు తరగతులు నిర్వహించే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని, ఆ ప్రకటనలో కోరారు.వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ కూడా పర్యవేక్షణ లోపం కారణంగానే అదనపు తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ప్రైవేట్,కార్పొరేట్ స్కూల్స్, కాలేజెస్ తప్పనిసరిగా వేసవి సెలవులు ప్రకటించాలని కోరారు. కార్పొరేట్ విద్యాసంస్థలు తరగతి ప్రమోషన్ల పేరిట విద్యార్థుల నుండి అదనపు ఫీజు వసూలు చేయడం, పాఠశాల ఆవరణలోనే పుస్తకాలను విక్రయించడం, ఇరుక గదుల్లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా శారీరకంగా వేధిస్తున్నారని,శ్రీకాకుళం జిల్లాలో ఉన్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యా హక్కు చట్టాన్ని పూర్తిగా తుంగలోకి తొక్కి, ఇష్ట రాజ్యంగా టెక్నో, ఒలింపియాడ్ పేర్లతో విద్యార్థుల నుండి అదనపు ఫీజు వసూలు చేయడం జరుగుతుందని వీటిపై విద్యాశాఖ అధికారులు పరిశీలించి వెంటనే ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వర్షానికి వరిరైతుకు నష్టం ప్రజలకు చల్ల దనం



**వంగర, మే 15, మేజర్‌న్యూస్:** బుదవారం నాడు సాయంకాలం కురిసిన వర్షానికి కొంత నష్టం కొంత లాభంగా చెప్పక తప్పదు. ఈ వర్షం వల్ల రబీ సాగు రైతులు తీవ్రంగా నష్టపోగా, వాతావ రణం చల్లబడి ప్రజలకు చల్లదనాన్ని ఇచ్చిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షానికి ఉక్కపోత తగ్గింది. వాతా వరణం కొంత వరకూ చల్ల బడినప్పటకీ, మండలంలో వరి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పంటపొలాల్లో రబీ వరి చేనికోసి పంట భూముల్లో ఆరబెట్టిన సమయంలో ఈ వర్షం కురవటం వల్ల పంట చేలు తడిసి ముద్దయ్యాయి.దీంతో రైతులు చెమటోడ్చి పండించిన పంట పాడై తీవ్ర నష్టాలకు గురికావలసి వచ్చిందని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి చేనికోసి పంట పొలాల్లో ఉండటం వల్ల వరి ఎన్ను భూమి పై ఉండటం వల్ల మొక్కలు మొలిచే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో రబీ వరి సాగును మద్దువలస ఎడమ కాల్వ ఆయ కట్టు గ్రామాలైన మెట్ట మగ్గూరు,ఓని మగ్గూరు,ఒనెఅగ్ర హారం,సంగాం తదితర గ్రామాల్లో వరి సాగును చేశారు. సుమారుగా 1000 ఎకరాల్లో వరి సాగును చేశారు. వరి పంట పండి ముమ్మరంగా కోతలు కోసి పంటపొలాల్లో వోవులు వేసి ఎండలకు పంటపొలాల్లో వరి చేలను ఉంచారు. ఎండిన తరువాత ను పంటలను కల్లా ల్లోకి తెచ్చి వరినూర్పులు చేస్తారు. ఇవేమీ కాక ముందే పంటలు పంట పొలాల్లో తడిసి ముద్దయి పొయి రైతులను తీరని నష్టాలకు గురిచేసింది. దీంతో రైతులు తీవ్రఆందోళన చెందుతున్నారు.



